ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 06 నవంబరు, 2026 | పేజీలు : 08



ప్రతి ఒక్కరికీ న్యాయం అందించాలన్నదే లక్ష్యం

సంగారెడ్డి జువైనల్ జస్టిస్ బోర్డులో న్యాయ అవగాహన కార్యక్రమం
సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య

ప్రజాపక్షం/సంగారెడ్డి : నవంబర్ 9న తేదిన నిర్వహిస్తున్న జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా గురువారం సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య సంగారెడ్డిలోని జువైనల్ జస్టిస్ బోరు (జేజేబి) కార్యాలయంలో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని

తరువాయి 2లో...



తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు

కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజాపక్షం/భూపాలపల్లి : ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో మంచినీరు, జలసిరి పామ్ పాండ్స్, పర్యాలేషన్ ట్యాంకులు, ఇంకుడు గుంతలు నిర్మాణం, వివిజి రాంజీ పథకానికి లేబర్ మొబలైజేషన్, పశువుల మేత, ఆరోగ్య చర్యలు తదితర అంశాలపై పంచాయతి రాజ్, డిఆర్డీఓ, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యుఎస్, పశు సమర్థక, గృహ నిర్మాణశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రాబోయే కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి వనరులు, నీటి సరఫరా వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు నిరంతరాయంగా మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి అవసరాలను ముందుగానే గుర్తించి, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. నీటి సరఫరాలో సమస్యలు తలెత్తే గ్రామాలను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని, తాగునీటి సరఫరాకు సంబంధించిన పైపులైన్లు, ట్యాంకులు, ఇతర మౌలిక సదుపాయాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, లీకేజీలను అరికట్టాలని ఆదేశించారు. జలసిరి పథకం కింద చేపట్టిన పనులను నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని నిరంతరాయంగా అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఈ లక్ష్య సాధనలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామీణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. రూఫ్ స్థాయిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేసారు. కాటారం డివిజన్‌లో

తరువాయి 2లో...

క్రాప్ హాలిడే ప్రకటిస్తే ఎకరాకు రూ. 50వేల పరిహారం ఇవ్వాలి



ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

ప్రజాపక్షం /కమలాపూర్ : కమలాపూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... ధాన్యంలో తరుగు పేరిట కోతలు విధించకుండా రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ళు జరపాలని అధికారులను ఆదేశించారు. కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద వేల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలుస్తున్నా, కాళేశ్వరం నీటిని ఎత్తిపోయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. కేసీఆర్ హయంలో సాగునీరు, 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా సక్రమంగా అందాయని, కానీ ప్రస్తుత పాలనలో నీళ్ళు, కరెంటు, ఎరువుల కొరత ఏర్పడిందని, క్వింటాల్‌కు రూ. 500 బోనస్ హామీ బోగస్‌గా మారిందని మండిపడ్డారు. హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలతో పాటు కమలాపూర్, ఇల్లందకుంట, జమ్మికుంట, వీణవంక, హుజురాబాద్ మండలాల రైతులకు వెంటనే సాగునీరు అందించాలని, లేని పక్షంలో క్రాప్ హాలిడే ప్రకటిస్తే నష్టపోయే ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సంపత్ రావు, వైస్ చైర్మన్ ఇంద్ర సేనా రెడ్డి, కెడిసిసి డైరెక్టర్ కృష్ణ ప్రసాద్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజేష్, పుల్ల శ్రీను, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, సింగిల్ విండో డైరెక్టర్లు, పార్టీ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

హుస్సేన్‌నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



ప్రజాపక్షం/వరంగల్ : జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్‌సిఎస్‌టి) సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను గురువారం వరంగల్‌లోని హరిత కాకతీయ హోటల్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్‌కు జిల్లా కలెక్టర్ పూలమొక్కను అందించి సాదరంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుమ, వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ఇది పరిశ్రమలో అగ్నిప్రమాదం



ప్రతి ఒక్కరికీ న్యాయం అందించాలన్నదే లక్ష్యం

(మొదటిపేజి తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి న్యాయం అందు బాటులో ఉండాలనే లక్ష్యంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (ఎన్ఎఎల్ఎస్ఏ) రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు వివిధ న్యాయ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని తెలి పారు. ఆర్థికంగా వెనుకబడినవారు. మహి ళలు, పిల్లలు, సమాజంలోని బలహీన వర్గా లకు ఉచిత న్యాయ సహాయం అందించడమే న్యాయ సేవాధికార సంస్థల ప్రదాన ఉద్దేశ మని వివరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అర్హులైన బాలలకు ఉచిత న్యాయ సహాయం న్యాయవాదుల సేవలు అవ సరమైన మార్గదర్శకత్వం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. న్యాయ సహాయం పొందడానికి ఏలాంటి భయం ,సంకోచం, అవసరం, లేదని న్యాయం పొందటం, ప్రతి ఒక్కరి హక్కు అని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ మేజిస్ట్రేట్ కమ్ అడిషనల్ జూనియర్, సివిల్ జడ్జీ ధనలక్ష్మి , జువైనల్ జస్టీస్, బోర్డు లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయ వాది జె.శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మం ద్వారా బాలల హక్కులు బాలల సంక్షే మం ,రక్షణ, చట్టాలు, ఉచిత న్యాయ సహాయ సేవలపై అవగాహన కల్పించడంతో పాటు న్యాయ సేవల దినోత్సవ వారోత్సవాల లక్ష్యా లను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం జరిగింది.

ముందస్తు ప్రణాళికలు

(మొదటిపేజి తరువాయి)

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగు తోందని వేగవంతం చేయాలని ఆదేశించారు. పశువుల సంరక్షణ కూడా చాలా ముఖ్యమని మేత కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ శీలత, పంచాయతీరాజ్ ఈఈ విద్యాసాగర్, పశుసంవర్ధ క శాఖ డిడి డా కుమారస్వామి, గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీకాంత్, ఆర్డబ్ల్యూఎస్, ఎంపిడీవోలు, ఇరిగే షన్, తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు.

నరసింహా రెడ్డికి సన్మానం

ప్రజాపక్షం/కమలాపూర్ : ఎల్ఐసి హుజురా బాద్ బ్రాంచ్ నందు 32 సంవత్సరాలు సేవ లందించిన కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన చందుపట్ల నరసింహా రెడ్డి సిఎం క్లబ్ లైఫ్ మెంబర్ గా ఎంపికైన సందర్భంగా కమ లాపూర్ మండలంలోని ఎల్ఐసి ఏజెంట్లు పూలమాల వేసి శాలువాలతో ఘనంగా సన్మా నించి అభినందనలు తెలిపారు. ఈ సంద ర్భంగా బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ మాట్లా డుతూ... గత 32 సంవత్సరాల నుంచి ఎల్ ఐసి ఏజెంట్ గా విశేష సేవలు అందించిన నర సింహ రెడ్డి కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. ప్రభాకర్, నాగపురి శ్రీని వాస్, కత్తి రమేష్, జక్కు శ్రీనివాస్, వడ్డే రమేష్, కనుకుంట్ల అరవింద్, సాంబమూర్తి, శ్రీనివాస్, మురళి, సుధాకర్, రఘుపతి, ధర్మేందర్, నాగేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రజాపక్షం/భూపాలపల్లి : ఎల్నినో ప్రభావంతో రబీలో వరికి బదులుగా ప్రత్యామ్నయ పంటల సాగు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎల్నినో ప్రభా వంతో రబీ సాగులో రైతులు ఎదుర్కొనే పరిస్థితులు, నీటి కొరత వల్ల కలిగే నష్టాలను వివరించేందుకు గురువారం రేగొండ మండలం, పోచంపల్లి గ్రామం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పొలం బాట పట్టి రైతుల చెంతకు వెళ్లారు. క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడి వ్యవసాయ బోర్లు, ఇతర సాగునీటి వనరుల పరిస్థితిని వివరిస్తూ పంటల ఎంపిక, ప్రత్యామ్నయ సాగు విధానాలపై అవగాహన కల్పించారు. ఎల్నినో ప్రభావంతో వర్షపాతం లోటును దృష్టిలో ఉంచుకుని రైతులు రబీ సీజన్లో పంటల సాగు విషయంలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. విద్యుత్ సరఫరా అందుబాటులో ఉన్నప్ప టికీ భూ గర్భ జలాలు తగ్గి బోర్లలో ఆశించిన స్థాయిలో నీరు లభించడం లేదని, ఇలాంటి పరిస్థితుల్లో నీటి లభ్య తను అంచనా వేయకుండా వరి సాగు చేపడితే నీటి కొరత ఏర్పడి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నయ పంటలు, స్వల్పకాలిక పంటల వైపు రైతులు దృష్టి సారించాలని తెలి పారు. వ్యవసాయ శాఖ అధికారులు పంటల ఎంపికపై రైతులకు అందిస్తున్న సూచనలు పాటించాలని సూచిం చారు. వ్యవసాయ, నీటిపారుదల, రెవెన్యూ తదితర శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులకు నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితి, పంటల ఎంపికపై అవ గాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతుల సమస్య లను క్షేత్రస్థాయిలో గుర్తించి సంబంధిత శాఖల సమన్వ యంతో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్ అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేతా, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి బస్టాండ్‌కు రాని ఆర్టీసి బస్సులు

ప్రయాణికుల ఇబ్బందులు.. పట్టించుకోని అధికారులు

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్



ప్రజాపక్షం/ఎల్కతుర్తి : ఎల్కతుర్తి బస్టాండ్‌కు ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్కతుర్తి మండల కేంద్రం మూడు జిల్లాల సరిహద్దు ప్రాంతంలో ఉండ టంతో పాటు, సిద్ధిపేట, కరీంనగర్, హనుమకొండ, వరం గల్ జిల్లాలకు వెళ్లే ప్రయాణికులకు ఇది ప్రధాన కేంద్రంగా ఉంది. అయితే కరీంనగర్, వరంగల్ డిపోల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు సాయంత్రం 6 గంటల తర్వాత ఎల్కతుర్తి బస్టాండ్‌లోకి రావడం లేదని తెలిపారు. దీంతో ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫోన్ చేసి విన్నవించినప్పటికీ, అధికారులు బాధ్యతారహితంగా సమాధానాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హనుమకొండ నుంచి బయలుదేరే బస్సులు సాయంత్రం 6 గంటల తర్వాత ఎల్కతుర్తి బస్టాండ్‌లో ఆగకుండా హైవే మీదుగా వెళ్లడం వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు ఎదుర వుతున్నాయని తెలిపారు. అదేవిధంగా నిజామాబాద్, జగి త్యాల, ఆదిలాబాద్, నిర్మల్ ప్రాంతాలకు వెళ్లే బస్సులు కూడా ఎల్కతుర్తి మీదుగా రాకుండా హైవే మార్గంలో వెళ్తు న్నాయని అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి, ఆయా బస్సులను ఎల్కతుర్తి మీదుగా నడిపిం చాలని, బస్టాండ్‌లో తప్పనిసరిగా ఆపాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై ప్రజాప్రతినిధులు, సంబంధిత అధి కారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రయాణికుల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

డిజిటల్ సేవలపై డిడిఓలకు ప్రత్యేక శిక్షణ



ఐఎఫ్ఎంఐఎస్, ఇహెచ్ఆర్ఎంఎస్ పోర్టళ్ల వినియోగంపై అవగాహన

ప్రత్యక్షంగా వివరించిన ఎస్టీఓ మహమ్మద్ రఫీ

ప్రజాపక్షం/గూడూరు : ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ వివ రాలు వేతనాలు పెన్షన్లు తదితర సేవలను ఆన్‌లైన్‌లో సులభంగా నిర్వహించేందుకు డిడిఓలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గూడూరు మండల కేంద్రం లోని జెడ్పిహెచ్ఎస్ (బాయ్స్) పాఠశాల డిజిటల్ క్లాస్‌రూ మ్‌లో గూడూరు కొత్తగూడ గంగారం మండలాలకు చెందిన డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ ఆఫిసర్లకు (డిడిఓ లు)ఐఎఫ్ఎంఐఎస్ ఈహెచ్ఆర్ఎంఎస్ పోర్టళ్ల వినియో గంపై ఒకరోజు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా గూడూరు సబ్ ట్రెజరీ ఆఫిసర్ (ఎస్టీఓ) మహమ్మద్ రఫీ డిడిఓలకు పలు అంశాలపై వివరించారు. ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్ ద్వారా బిల్లుల సమర్పణ ఉద్యో గుల ఈసర్వీస్ బుక్ (ఈఎస్ఆర్) వివరాల నమోదు అప్ డేషన్ సెలవుల నిర్వహణ పేరోల్ సేవలు పెన్షన్లకు సంబంధించిన ఆన్‌లైన్ విధానాలపై అవగాహన కల్పిం చారు. కేవలం వివరాలు చెప్పడమే కాకుండా డిజిటల్ క్లాస్ రూమ్‌లో స్క్రీన్‌పై పోర్టల్‌ను తెరిచి లాగిన్ అయ్యే విధానం నుంచి వివిధ సేవలను ఎలా వినియోగించుకో వాలో ప్రత్యేకంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యా యులు మాటేటి శ్రీధర్ సాంకేతిక సహకారం అందిం చారు. మూడు మండలాలకు చెందిన డిడిఓలు ఈశిక్ష ణలో పాల్గొన్నారు.

ఫామ్ పాండ్ పనులు ప్రారంభం



ప్రజాపక్షం/వేలేరు : వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ జక్కుల సర్పంచ్ జక్కుల మౌనిక సంపత్ యాదవ్ గురువారం వివిజీ రామ్ జీ పథకం ద్వారా ఫామ్ పాండ్ మంజూరుకాగా గ్రామానికి చెందిన బట్టు యాదగిరి పొలంలో నిర్మాణ పనులు ప్రారంబించారు. ఈసందర్భంగా మౌనిక మాట్లాడుతూ వర్షపు నీటి నిల్వల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, భూమిలో తేమ శాతం మెరుగు పడేందుకు ఫామ్ పాండ్లు దోహద పడుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దయాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లన్న, రైతులు, మహిళలు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాపక్షం/కమలాపూర్ : కమలాపూర్ మండలంలో ఇందిరా క్రాంతి పథం (ఐకెపి) ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ప్రారంభిం చారు. కమలాపూర్ మండలంలోని కమలాపూర్, మర్రిపల్లిగూడెం, గుండేడు, ఉప్పల్, పంగిడిపల్లి, శనిగరం, మాదన్నపేట, గూనిపర్తి, శ్రీరాములపల్లి, నేరెళ్ళ, గూడూరు గ్రామాలలో వరిధాన్యం కొను గోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.... ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉన్నందున రైతులు ఆరుతడి పంటలను మాత్రమే వేయాలని, నీటిని, విద్యుత్ ను ఆదా చేయాలని, మన సిఎం రేవంత్ రెడ్డి రైతాంగం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న విష యాన్ని గ్రహించి యావత్ రైతాంగం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభు త్వానికి అండగా నిలబడాలని, తెలంగాణలోనే కాకుండా, మన దేశంలోనే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉండబడిన ఎల్నినో పై మతిలేని ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు జనగాని శివకృష్ణ, గట్టు శ్రీధర్, ఉరుసు తిరుపతి, మిల్కూరు శ్రీనివాస్, నెగ్గుల లింగయ్య, చకిలం దయాకర్, కిన్నెర కృష్ణమూర్తి, ఆకినపల్లి బిక్ష పతి, యాకుబ్ పాషా, కమలాపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, మహిళ సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీకి స్థలం కేటాయింపు



ప్రజాపక్షం/తరిగొప్పుల: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మండ లంలోని నర్సాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కొండ్ర తార కుమార్ అంగన్వాడి కేంద్రానికి తన సొంత భూమిలో ఒక గుంట ఖాళీ స్థలాన్ని గ్రామ పంచాయితికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చుకున్నామని గ్రామాభివృద్ధిలో తమ భాగస్వామ్యం ఎప్పటి ఉంటుందని, అందరం కలిసి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలంటే మీ వంతు సహకారం కూడా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీవాణి, ఉప సర్పంచ్ మహేష్, వార్డు మెంబర్ ప్రభాకర్, తిరుమలేష్, సదయ్య పాల్గొన్నారు.

ఉద్యమకారుల అరెస్ట్

ప్రజాపక్షం/దేవరుప్పుల: బారాస రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ హైధరాబాద్ గన్ పార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల పిలుపు మేరకు గురువారం ఉదయం 6 గంటలకు తెలంగాణ ఉద్యమకా రులు బిల్లా తిరుపతిరెడ్డి, మహ్మద్ కాశీంను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను అరెస్ట్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఎన్నిక అక్రమ అరెస్టులు చేసినా మా పోరాటం మాత్రం ప్రజల కోసమేనన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్తామన్నారు.

క్విజ్‌లో కొలుకొండ విద్యార్థులకు ప్రథమ స్థానం

ప్రజాపక్షం/దేవరుప్పుల: జనగామ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నాలెడ్జ్ టు ఎక్సలెన్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మండల స్థాయి ఆల్ సబ్జెక్ట్స్ క్విజ్ పోటీలలో కొలుకొండ పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. కన్న అరుణ్, రాచ అనుశ్రీ, వల్లపు అక్షయ, వాసర్ల మనోజ్, వాసర్ల వరుణ్ తేజ విజయం సాధించారు. సింగరాజుపల్లి కాంప్లెక్స్ పాఠ శాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో, కాంప్లెక్స్ హెచ్ఎం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. హెచ్ఎం వెంకన్నతో పాటు ఉపాధ్యాయులను అభినందించారు. జిల్లా స్థాయిలోను రాణించాలని ఆకాంక్షించారు.

క్రీడాకారులను అభినందించిన డిసిసి అధ్యక్షుడు ఇనగాల రెడ్డి

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : తెలంగాణ టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ జీహెచ్ఎంసీ ప్లేగ్రౌండ్‌లో ఇటీవల నిర్వహించిన 10వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నికాయిట్ ఛాంపియన్‌షిప్ 2026 పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి, జమ్మూ కాశ్మీర్‌లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు గురువారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. స్టేట్ టెన్నికాయిట్ అసోసియేషన్ ట్రెజరర్ మరియు హనుమకొండ జిల్లా సెక్రెటరీ అల్వాల రాజ్ కుమార్, ఉమ్మడి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ట్రెజరర్ ఎండి జహర్ ల ఆధ్వర్యంలో ఈ క్రీడాకారులు డిసిసి అధ్యక్షులను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ నెల 17 నుండి 21 వరకు జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించబోయే నేషనల్ లెవెల్ టెన్నికాయిట్ పోటీలలో వీరంతా తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ అంతర్ జిల్లాల టోర్నమెంట్‌లో ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపికైన బాలికల విభాగంలో పరకాల్ టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జూనియర్ కళాశాలకు చెందిన జి. నవ్య (5వ స్థానం), చిట్యాల టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జూనియర్ కళాశాలకు చెందిన బి. జ్యోతి (6వ స్థానం), ఎల్కతుర్తి టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జూనియర్ కళాశాలకు చెందిన పి. ప్రవీణ (7వ స్థానం) మరియు హసన్‌పర్తి గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన టి. అక్షయ (8వ స్థానం) నిలిచారు. అదేవిధంగా బాలుర విభాగంలో నర్సంపేట సైనిక్ స్కూల్ విద్యార్థి ఎమ్. యశ్వంత్ (1వ స్థానం), కరుణాపురం ఎంజేపీ విద్యాలయానికి చెందిన డి. వంశీ కృష్ణ (2వ స్థానం), ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన డి. సాయినాథ్ (3వ స్థానం), కరుణాపురం ఎంజేపీ విద్యాలయానికి చెందిన ఎ. పునీత్ కుమార్ (4వ స్థానం), ఏటూరునాగారం సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన జి. ఆకాష్ (5వ స్థానం), జకారం సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన జె. శ్రవణ్ (6వ స్థానం) మరియు ఏటూరునాగారం సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన ఎ. సాంబశివరావు (7వ స్థానం) జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై సత్తా చాటారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి క్రీడాకారుల మెరిట్ సర్టిఫికెట్లను పరిశీలించి ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో ఇంతటి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికవడం హనుమకొండ జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని ఆయన కొనియాడారు. జమ్మూ కాశ్మీర్‌లో జరగబోయే జాతీయ పోటీల్లో కూడా విజయం సాధించి మన ప్రాంత కీర్తిని మరింత ఎత్తుకు చాటాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. క్రీడాకారులకు కాంగ్రెస్, ప్రభుత్వం తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు వారి కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నారాయణ సేవలు మరువలేనివి

ప్రజాపక్షం/ధర్మసాగర్ : హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామ నివాసి సిపిఐ గ్రామ శాఖ కార్యవర్గ సభ్యుడు సీనియర్ నాయకుడు కామ్రేడ్ పెసర నారాయణ మరణించినారని తెలుసుకున్న ధర్మసాగర్ మండలం సిపిఐ కోశాధికారి, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు రాజారపురత్నం, ధర్మసాగర్ మండలం సీనియర్ నాయకులు దోకి రాజన్న హాజరై కామ్రేడ్ నారాయణ పార్థివ దేహం పై పార్టీ కండువా కప్పి నివాళులు అర్పించారు నారాయణ మరణం పార్టీకి తీరని లోటు అని, పార్టీకి తాను చేసిన సేవ మరువలేనిదని కొనియాడారు. తన ఆశయాలను కొనసాగించాలని నారాయణ గారి తుదిశ్వాస వరకు సిపిఐ పార్టీని మరువకుండా ఎక్కడికి వెళ్లినా ఏమి చేసినా పార్టీ సిద్ధాంతాల ప్రకారము తన జీవితాన్ని కొనసాగించాడని కొనియాడారు. నారాయణకు ఒక కుమారుడు యాదగిరి,ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల రాజయ్య, రాజారపు శీను, పిట్టల వీరయ్య,నీల ఎల్ల య్య, సాంబరాజు, కొమురయ్య, కొండబోయిన పాపయ్య, పెసర లక్ష్మయ్య హాజరైనారు.

రైతులు చెరువు మట్టిని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/వేలేరు : వేలేరు చెరువులో ఉపాధీహామీ పథకం వంద రోజుల పనులలో బాగంగా మట్టి తరలింపు పనులు కొనసాగుతున్నాయి ఈనేపథ్యంలో చెరువులోని మట్టిని వ్యవసాయ అవసరాలకు వినియోగించుకునేందుకు రైతులకు అవకాశం కల్పిస్తున్నట్లు ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు.వ్యవసాయ పొలాలు,సాగు భూములకు మట్టి అవసరమైన రైతులు ట్రాక్టర్‌ల ద్వారా చెరువునుంచి మట్టిని తలించుకోవాలని ఆయన పేర్కొన్నారు.చెరువు మట్టిని వ్యవసాయ భూముల్లో వినియోగించుకోవడం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ఆసక్తి ఉన్న రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి విజయ,టి ఎ ప్రదీప్,ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్ ఉపాధీహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

నిరంతరాయ విద్యుత్ సరఫరాకోసం చర్యలు

ప్రజాపక్షం/జఫర్‌గడ్ : స్టేషన్ ఘనపూర్ గురువారం మునిసిపల్ పట్టణ కేంద్రంలోని విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎన్పిడిసిఎల్ ఘనపూర్ డిఈ బి.సారయ్య డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన నిరంతరాయ సరఫరా అందేవిధంగా చూడాలని ఇంజనీర్లను కోరారు. ఘనపూర్, పాలకుర్తి సబ్ డివిజన్ల ఇంజనీర్లతో విద్యుత్ సరఫరాపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో డిఈ సారయ్య మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ ప్రభావం ఏర్పడకుండా వినియోగదారులకు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకు తగినన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు, అందుకు ప్రతీ విద్యుత్ నియంత్రికలను గమనిస్తూ చిన్న పాటి మరమ్మతు చేయాల్సి ఉన్నా తక్షణమే విద్యుత్ సిబ్బంది ద్వారా నిర్వహణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారువిద్యుత్ నిర్వహణ పనులతో పాటు సౌంస్థ అభివృద్ధి కార్యక్రమాలకు దోహదపడే వి ద్యుత్ బకాయిల వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఈసందర్భంగా డిఈ సారయ్య ఇంజనీర్లను ఆదేశించారు, విద్యుత్ వినియోగదారులు బకాయిలు లేకుండా విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలన్నారు. విద్యుత్ సిబ్బందితో పాటు వినియోగదారులు భద్రతా జాగ్రత్తలను పాటిస్తూ విద్యుత్ ప్రమాదాలను నివారించాల ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ పి.రణధీర్ రెడ్డి, బి.శ్రీధర్, ఎఏఒ యాఖుబ్ పాషా, చంద్రశేఖర్, డివిజన్ పరిధిలోని ఏఈలు, సబ్ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.

పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

ప్రజాపక్షం/కాళేశ్వరం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మెట్‌పెల్లి గ్రామంలో గురువారం జిల్లా పశుగణాభివద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిభిరాన్ని స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి సంజీవ రెడ్డి ప్రారంభించారు. ఈ శిభిరంలో 51పాడి పశువులకు చూడి పరీక్షలు నిర్వహించి, దూడలకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో డా.ధీరజ్,తిరుపతి,ప్రకాశ్, ముదాస్సర్,ఉప సర్పంచ్ రాజయ్య, ప శు వైద్య సిబ్బంది,పశుయజమానులు పాల్గొన్నారు.

చింతలపల్లి మాజీ ఎంపిటిసి బొంకూరి కొమురయ్య మృతి



ప్రజాపక్షం/ఎల్కతుర్తి : ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బొంకూరి కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చింతలపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి కొమురయ్య పార్థివదేహానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కొమురయ్య మృతి పట్ల నాయకులు బాధను వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, మాజీ ఎంపిటిసి తంగెడ శాలిని, మాజీ మండల అధ్యక్షుడు ఎల్తూరి స్వామి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గొల్లె మహేందర్, మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కడారి రాజు, చింతలపల్లి సర్పంచ్ బొంకూరి రజిత, మేకల సుదర్శన్, కొన్నె దేవేందర్, చిట్టి, తిరుపతి, సా ంబరాజు, స్వామి, భాషబోయిన పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారం కోసమే రీ సర్వే

దళారులను నమ్మి మోసపోవద్దు
తహసీల్దార్ కోమి

ప్రజాపక్షం/వేలేరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే కార్యక్రమం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వేలేరు మండల తహశీల్దార్ కోమి తెలిపారు. గురువారం వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో జరుగుతున్న భూ రీ సర్వే కార్యక్రమాన్ని ఆమె ఎసై నరేష్ ఆద్వర్యంలో పరిశీలించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మల్లికుదుర్ల గ్రామంలోని సర్వే నెంబరు 89 లోని ప్రభుత్వ భూమికి సంబందించి గ్రామానికి చెందిన ఓవ్యక్తి భూములను రిజిస్ట్రేషన్ చేయిస్తానని నమ్మబలికి పలువురి వద్ద డబ్బులు వసూలు చేసినట్లు తహశీల్దార్ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను వ్యక్తిగత భూములుగా రిజిస్ట్రేషన్ చేయిస్తానంటు చెప్పే దళారుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. భూ రీ సర్వే ప్రక్రియలో భూములకు సంబందించిన వివరాలు, రికార్డులను పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని వివరించారు. భూములకు సంబందించి ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు ఉంటే నేరుగా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. భూసమస్యల పరిష్కారం పేరుతో మధ్యవర్తులకు డబ్బులు చెల్లించి ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని తహశీల్దార్ కోమి మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో తహశీల్దార్ కోమి, ఎసై నరేష్, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, గ్రామరైతులు పాల్గొన్నారు.

ఎంజెపి పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాపక్షం/హసన్ పర్తి : మహాత్మా జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ ఎల్లాపూర్ పాఠశాలలో డిప్యూటీ డిఎంహెచ్ఓ, హసన్ పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆప్తాలమిక్ ఆఫీసర్ ప్రతాపగిరి ప్రసాద్ విద్యార్థులకు గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఎల్లాపూర్ గ్రామ శివారులోని మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలో 275 మంది విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆప్తాలమిక్ ఆఫీసర్ ప్రతాపగిరి ప్రసాద్ కంటి పరీక్షలు నిర్వహించగా 26 మంది విద్యార్థులకు దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించామని ఆయన తెలిపారు. అనంతరం ఆఫీసర్ ప్రతాపగిరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు హనుమ కొండ జిల్లా డిఎం హెచ్ ఓ డాక్టర్ ఏ అప్పయ్య సహకారంతో దృష్టిలోపం ఉన్న 26 మంది విద్యార్థినులకు కళ్లద్దాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఆప్తాలమిక్ ఆఫీసర్ ప్రతాపగిరి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లచ్చులు,బిందు,ఆశాలు శోభారాణి,శోభ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ,ఉ పాధ్యాయులు,విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



బాణసంచా విక్రయాలకు లైసెన్స్ తప్పనిసరి

వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు



ప్రజాపక్షం/వెంకటాపూర్ : దీపావళి పండుగ నేపథ్యంలో బాణసంచా విక్రయించే దుకాణదారులకు లైసెన్సులు తప్పనిసరి ఉండాలని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు అన్నారు. ఈ మేరకైనా గురువారం మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్లో విలేకరులతో మాట్లాడారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలతోపాటు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలనిఆయన సూచించారు. చెల్లుబాటు అయ్యే లైసెన్స్ పొందిన తర్వాతే దుకాణాల్లో బాణసంచా విక్రయాలు చేపట్టాలని అన్నారు.ప్రతి దుకాణంలో అగ్నిమాపక పరికరాలు, ఇసుక బకెట్లు, నీటి సదుపాయం తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. దుకాణాల వద్ద సిగరెట్ తాగడం, బహిరంగంగా మంటలు వెలిగించడం వంటి చర్యలను అనుమతించరాదని, విద్యుత్ వైరింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.పరిమితికి మించి బాణసంచా నిల్వ చేయరాదని, పిల్లలకు బాణసంచా విక్రయించే విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. దుకాణాల వద్ద రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు.ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, దీపావళి వేడుకలు ప్రశాంతంగా, ప్రమాదరహితంగా జరిగేలా ప్రతి దుకాణదారుడు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

జర్నలిస్ట్ సురేష్ కొచ్చటిల్ సేవలు అభినందనీయం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ సురేష్ కొచ్చటిల్ ని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు సామాజిక అంశాలపై మాట్లాడుకున్నారు. సురేష్ అద్భుతమైన ప్రజ్ఞాశీలి, బహుభాషా ప్రజ్ఞాశీలి, సామాజిక అంశాలపై విశేష అవగాహన కలిగిన వ్యక్తి అని నిమ్మల శ్రీనివాస్ కొనియాడారు. నిన్న ఆయన నిర్వహించిన కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా, సమాజానికి మంచి సందేశాన్ని అందించే విధంగా , అనేక సందేహాలు తీర్చే విధంగా ఉందని ప్రశంసించారు. అనుభవజ్ఞుల పరిచయాలు, ఆత్మీయ కలయికలు ఎల్లప్పుడూ ప్రత్యేకమైనవని పేర్కొన్నారు.

డాక్టర్ నరేష్‌కు సన్మానం

ప్రజాపక్షం/వరంగల్ : వరంగల్ పోర్ట రోడ్డులోని సన్ఎన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వేములపల్లి నరేష్‌కుమార్‌ను వరంగల్ ఐఎంఎ జిల్లా జనరల్ సెక్రటరిగా ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా సోలార్ ఎలక్ట్రిసిటీ ప్రతినిధి(డిఇ) గంధం రాజేందర్, ఐజేయూ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేసు లక్ష్మణ్ డాక్టర్ నరేష్‌ను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా ఇనుగుర్తి మండల కేంద్రంలోని పలువురితో పాటు జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన దళిత, ప్రజా సంఘాల జెఎసి నాయకులు

ప్రజాపక్షం/నర్సంపేట : నర్సంపేట మున్సిపాలిటిలో గురువారం ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన కమీషనర్ నరేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా దళిత ప్రజాసంఘాల జెఎసి ప్రతినిధి బృందం డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు, దళిత ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్ కళ్లపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ, దళిత ప్రజాసంఘాల జెఎసి కోకన్వీనర్ అందే రవి, కోక న్వీనర్ చిలువేరుసూర్యనారాయ, శ్రీవాస్, వినోద్,రాజుల మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించి పూలబొకెను అందించారు.

అందుబాటులో బిపి మందులు.. టెల్మా ప్లెయిన్‌కు కొరత

ప్రజాపక్షం/నెక్కొండ : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి)లో ప్రస్తుతం బిపి రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా స్టాక్ లేకపోవడంతో టెల్మిసార్టన్ ప్లెయిన్ (టెల్మా) మందు మాత్రమే ప్రస్తుతం అందుబాటులో లేదని స్పష్టం చేశారు. అమ్లోడిపైన్, టెల్మాహెచ్, టెల్మాఅమ్లోడిపైన్, హైడ్రోక్లోరోథియాజైడ్ మందులు పిహెచ్‌సిలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. టెల్మా ప్లెయిన్ వాడే రోగులకు వైద్యుల సూచన మేరకు ప్రత్యామ్నాయ మందులు అందిస్తున్నట్లు తెలిపారు. తిరిగి టెల్మా ప్లెయిన్ స్టాక్ చేరిన వెంటనే రోగులకు సరఫరా చేస్తామని నెక్కొండ పిహెచ్‌సి డిడిఒ, మెడికల్ ఆఫీసర్ వెల్లడించారు.

పరామర్శ

ప్రజాపక్షం/వరంగల్ : ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి కుమార్తె సయ్యదా అలీజా ఖాద్రి డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ వరంగల్‌లోని ఎంజిఎం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొం దుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా నాయకత్వం గురువారం ఆసుపత్రిని సందర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రిని, వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. చిన్నారి అలీజా ఖాద్రి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మాస్కా సుదీర్, జిల్లా కార్యదర్శి సాంబమూర్తి, అబ్బు జగదీష్, మాజీ ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి నరేష్ దేవిడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు



ప్రజాపక్షం/నర్సంపేట : ప్రభుత్వ పాఠశాలలోనే అనుభజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన బోధన అందించడం జరుగుతుందని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు అన్నారు. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం గురువారం నిర్వహించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో నర్సంపేటకు వలస వచ్చిన ఉత్తర ప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెల ంగాణ రాష్ట్రాల విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వారికి ప్ర భుత్వం ద్వారా భోజనం, దుస్తులు, పుస్తకాలు, స్టేషనరీ కల్పించడంతో పాటు అనేక సంస్థల దాతలు రకరకాలుగా చదువు ని మిత్తం సహాయం అందిస్తున్నారని అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, సరిత, నిఖిత, రామ్ సింగ్, అఖిలేష్, ఎస్కే గౌస్, రహణా, జ్యో తి, కల్పన, శ్రీధర్, కట్టమలు రాజు, లక్ష్మీ నారాయణ, రా ము లు, ఎండి సాహెబ్, భిక్షపతి, రాధిక, గౌస్, రేష్మ, అలియా, ల క్ష్మీ ప్రసన్న, స్రవంతి, శ్రవణ్, భారతి, ఉపాధ్యాయులు అరుణకుమారి, రాజేష్, సురేష్ కుమార్, రవీందర్ రెడ్డి, రవి, మ ల్ల య్య, రమేష్, సుజాత, నిర్మల, కృష్ణయ్య, పాల్గొన్నా రు.

వైద్యారోగ్య శాఖలో ఆశాల పాత్ర కీలకం



ప్రజాపక్షం/నర్సంపేట : వైద్య ఆరోగ్య శాఖలో ఆశల పాత్ర చాలా కీలకమైందని, రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకుంటే డిసెంబర్ 15 నుండి సమ్మె తప్పదని బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, ఆశాల యూనియన్ (బిఆర్‌టియూ అనుబంధ) సంఘం జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత, జిల్లా కార్యదర్శి గోలి సంధ్య, సిటిఐయూ అనుబంధ సంఘం జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ రాణిలు అన్నారు. గురువారం బిఆర్‌టియూ, సిఐటియూల ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో, డిఎంహెచ్ఓలకు సమ్మె నోటిస్‌ను అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా కార్యకర్తలు ఎన్నో సంవత్సరాలుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరం ఆరోగ్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారు. అయినప్పటికి, ఆశా కార్యకర్తలకు తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించడంలో ప్రభుత్వం నుండి ఆశించిన స్థాయిలో స్పందన లేదని ఆశా కార్యకర్తలకు నెలకు రూ.18,000 స్థిర వేతనం చెల్లించాలి.ఆశా కార్యకర్తలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. ఆశా కార్యకర్తలకు స్థిరమైన పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి లీడర్స్ పిట్ట శ్రీలత, తంగేళ్ల సుజాత,అనిత,రిపిక ,సోనీ, మాలతి, సుమలత, సబియా బేగం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆదర్శ విద్యార్థులు



ప్రజాపక్షం/కాటారం : మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు క్రీడారంగంలో సత్తా చాటారు. ఎస్జీఎఫ్ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు అండర్14 విభాగంలో శ్రావణ్ కుమార్, అండర్17 విభాగంలో అవినాష్ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఇటీవల హనుమకొండలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ఐ క్రీడా పోటీల్లో ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రత్యర్థి జట్లతో హోరాహోరీగా తలపడి తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్ష ం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతో పాటు వారికి శిక్షణ అందించిన పీఈటీలు కార్తీక్, వెంకట్, లక్ష్మణ్‌లను ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తూ పాఠశాలకు, కన్నవారికి, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదలతోపాటు జట్టుగా పనిచేసే స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రీడల్లో సాధించిన విజయాలు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి దోహదపడతాయని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ప్రతిభ చాటి విజయం సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, పీఈటీలు వెంకటేష్, లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

23వ ఉత్తర నక్షత్ర దివ్య పడిపూజ



ప్రజాపక్షం/ నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ ఆదేశాల మేరకు అధ్యక్షులు సైపా సురేష్ ఆధ్వర్యంలో 23వ ఉత్తరా నక్షత్ర పడిపూజ మహోత్సవం గురువారం అర్చకులు దేవేశ్ మిశ్రా బృందం పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజలో వంగేటి గోవర్ధన్ పద్మావతి దంపతులు కుటుంబ సభ్యులతో పూజలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహాన్ని పల్లకిలో గుడి ఆవరణలో ప్రదక్షిణ చేస్తూ 18 పుష్పాలతో గణపతి పూజ మొదలుకొని అయ్యప్ప స్వామి పంచదార విగ్రహానికి అభిషేకాలు నిర్వహించారు. మహా అన్నదాన ప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఎండ, వర్షానికి భక్తులకు అన్నప్రసాద వితరణ గాని, వాహనాల రక్షణ కొరకు రేకుల వసతి గృహం ఏర్పాటు చేయగా దాత కూచన రవీందర్ సరస్వతి దపంతులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో దొడ్డ రవీందర్, చకిలంకృష్ణమూర్తి, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, దోమకుంట్ల సదానందం, అల్లంకి గౌరయ్య, ఇరుకుల వీరలింగం, వజినేపల్లి వెంకటేశ్వర్లు, చకిలం కృష్ణమూర్తి, కంది అనిల్ రెడ్డి, ప్రతాపని శ్రీకాంత్, మాల రాజేష్, పాలకుర్తి శ్రీనివాస్, ఇరుకుల్లా కోటేశ్వర్, దుబ్బా రమేష్ , శ్రీరాముల ఈశ్వరయ్య, అనంతుల రాము, దొడ్డ వేణు, మల్యాల రాజు, దొడ్డ మనోహర్ పాల్గొన్నారు.

బాలికల సాధికారతపై అవగాహన

ప్రజాపక్షం/వేలేరు : బాలికల సాధికారత,విద్య,భద్రత,వ్యక్తిగత అభివృద్ధిపై వేలేరు మండలంలోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి ఆధ్వర్యంలో బాలికల సాధికారత తల్లి దండ్రులు ఉపాధ్యాయుల సమావేషం నిర్వహించారు. ఈకార్యక్రమానికి వేలేరు ఎసై నరేష్ హాజరై మాట్లాడారు.బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.బాలికలు విద్యతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని,తమ హక్కులు,భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు,పోలీసుల సహాయం తీసుకోవాలని తెలిపారు.అనంతరం నిర్వహించిన తల్లి దండ్రుల సమావేశంలో విద్యార్థినిల పురోగతి,క్రమశిక్షణ,భవిష్యత్తు లక్ష్యాలపై చర్చించారు నూతనంగా బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా కెజిబివికి వచ్చిన ఎసై నరేష్ కు శాలువాతో సత్కరించారు.ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు,తల్లి దండ్రులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ల మండల ఫోరం అధ్యక్షుని గా సురేష్



ప్రజాపక్షం/చిట్యాల : చిట్యాల మండల వార్డు మెంబర్ల ఫోరం కమిటీ ఎన్నిక కాగ మండల అధ్యక్షునిగా తిరుమలాపురం గ్రామానికి చెందిన దాసరపు సురేష్ ఎన్నికయ్యారు. మండలం కేంద్రంలో గురువారం వార్డు మెంబర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రేణుకుంట్ల రమణ కుమార్, వార్డ్ మెంబర్ల ఫోరం నియోజకవర్గం ఇన్చార్జి మారపల్లి కృష్ణమూర్తి హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ వార్డు మెంబర్ల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వార్డు మెంబర్లకు నెలసరి గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా శిలపలకాలపై వార్డు సభ్యుల పేరు నమోదు చేయాలని, వార్డు సభ్యులకు ప్రమాద బీమా, వార్డు సభ్యులకు సర్పంచ్ తరహా సమానమైన గౌరవం ఇవ్వాలని వారు పేర్కొన్నారు. అనంతరం చిట్యాల మండలం కమిటీ నియమించడం జరిగింది. చిట్యాల మండలం వార్డ్ మెంబర్ల ఫోరం ఉపాధ్యక్షులు ముస్లిం నాగరాజు, ప్రధాన కార్యదర్శి దొడ్డి నాగార్జున, గౌరవ అధ్యక్షులు మైదం శ్రావ్య, జాయింట్ సెక్రెటరీ తీగల నాగరాజు,సోషల్ మీడియా ఇన్చార్జి పిసర రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల మమత, గౌరవ సలహాదారుడు లటికే రాజు, సెక్రెటరీ తోట సురేష్ లను ఏకగ్రీవంగా ఎనుకోవడం జరిగింది. కమిటీ సభ్యులకు సన్మా నం చేశారు. మండల వార్డు మెంబర్ల ఫోరం మండల కమిటీ అధ్యక్షుడు దాసరపు సురేష్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో ఈ బాధ్యతలు అందజేసిన రాష్ట్ర, జిల్లా నాయకత్వంకు ధన్యవాదాలు తెలిపారు.

బొద్దుగొండలో ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాపక్షం/గూడూరు : పాడి రైతులకు అండగా నిలవడంతో పాటు పశువుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా గూడూరు మండలంలోని బొద్దుగొండ గ్రామంలో జిల్లా పశుగణాభావృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బండ కృష్ణి స్థానిక పశువైద్యులు డాక్టర్ బాలోత్ రాజేందర్ పీవీసీ భూపతిపేట ఈ శిబిరానికి హాజరై పాడి రైతులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులు గోపాలమిత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించుకోవడం ద్వారా ఆడ దూడలను పొందే అవకాశం ఉందని తెలిపారు. అందుబాటులో ఉన్న ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతు పోదరులు వినియోగించుకోవాలని సూచించారు. శిబిరానికి వచ్చిన పాడి పశువులకు వైద్యులు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.మొత్తం 65 పాడి పశువులకు వైద్య సేవలు అందించగా 34 పశువులకు ఎదకు సంబంధించిన పరీక్షలు 26 పశువులకు నట్టల నివారణ మందులు 6 గేదెలకు కృత్రిమ గర్భధారణ 16 పశువులకు గర్భకోశ వ్యాధులకు సంబంధించి చికిత్సలు చూడి పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గోపాల మిత్ర సూపర్‌వైజర్ ఎండి జహంగీర్ వార్డు సభ్యులు గజ్జి మహేష్ గజ్జి యాకయ్య గ ఆవుల వెంకన్న భాస్కర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాపక్షం/జనగామ టౌన్ : బియ్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరలకే విక్రయించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి వ్యాపారులను హెచ్చరించారు. బియ్యం ధరల పట్టికను ప్రతి దుకాణంలో తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. బిపిటి, కెఎన్ఎం రకం కిలో రూ.66, ఆర్ఎన్ఆర్ తెలంగాణ సోనా రూ.74, హెచ్ఎంటి రూ.79గా నిర్ణయించారు. 26 కిలోల బ్యాగు ధరలు వరుసగా రూ.1716, రూ.1924, రూ.2054గా పేర్కొన్నారు. ప్రతి కొనుగోలుదారుడు తప్పనిసరిగా బిల్లు తీసుకుని భద్రపరుచుకోవాలన్నారు. పైన తెలిపిన ధరల కంటే ఎక్కువ ధరకు అమ్మినా, ధరల పట్టిక ప్రదర్శించకపోయినా, బిల్లు ఇవ్వకపోయినా, పిడిఎస్ 2016 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు.

ఇవిఎం గోదాం పరిశీలన

ప్రజాపక్షం/జనగామ టౌన్ : భారత ఎన్నికల మార్గదర్శకాల ప్రకారం, నెలవారీ తనిఖీలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల ఇవిఎం గోదాంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సిసి కెమెరాల పనితీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీస్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జేసి బెన్షాలోమ్, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఎన్నికల సూపరిండెంట్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బిసి సెల్ మండల శాఖ అధ్యక్షుడిగా ఐలేష్ యాదవ్

ప్రజాపక్షం/పాలకుర్తి: కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల శాఖ అధ్యక్షుడిగా మండలంలోని తీగారం గ్రామానికి చెందిన బైకాని ఐలేష్ యాదవ్‌ను నియమించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఐలేష్ యాదవ్ మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, బిసిల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. తనపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డిలు ఉంచిన నమ్మకాన్ని వచ్చు చేయకుండా, పార్టీ బలోపేతానికి బిసి వర్గాల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన బ్లాక్ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజురు చేయాలి

ఉపాధ్యాయ సంఘం నాయకులు

ప్రజాపక్షం/వాజేడు : వేసవి సెలవుల్లో జనగణన తొలి విడత విధులు నిర్వహించిన మండల ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం ఉపాధ్యాయ సంఘాల నాయకులు తహసీల్దార్, డిటిలకు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ఐక్యకార్యచరణ సమితి అధ్యక్షుడు పోరిక స్వరూప్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా నాలెడ్జ్ ఆఫ్ ఎక్సలెన్స్ క్విజ్ పోటీలు

జిల్లా స్థాయి పోటీలకు మూడు పాఠశాలల జట్లు ఎంపిక



ప్రజాపక్షం/జఫర్‌గఢ్ : జఫర్‌గఢ్ మండల స్థాయి నాలెడ్జ్ ఆఫ్ ఎక్సలెన్స్ (అన్ని సబ్జెక్టులు) క్విజ్ పోటీలు గురువారం నవంబర్ 5, 2026న మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు గత వారం రోజులుగా మండలంలోని పాఠశాలల్లో పాఠశాల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు, అలాగే ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరం విద్యార్థులకు నాలెడ్జ్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఆల్ సబ్జెక్ట్స్) క్విజ్, ఫాస్ట్ మ్యాథ్స్ క్విజ్ పోటీలు నిర్వహించి, ప్రతి తరగతి నుంచి ఒక్కొక్క విద్యార్థి చొప్పున మొత్తానికి 5గురు ఒక పాఠశాల జట్టులో ఉండే విధంగా ఎంపిక చేశారు. ఈవిధంగా ఎంపికైన విద్యార్థులతో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నారు. ఈరోజు నిర్వహించిన ఆల్ సబ్జెక్ట్స్ క్విజ్ పోటీల్లో మండలంలోని పది ఉన్నత పాఠశాలలకు చెందిన పది జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలకు జిల్లా పరిశీలకులుగా జఫర్‌గఢ్ డిప్యూటీ తహసీల్దార్ మందరపు రామారావు, డిఆర్పీ మాడిశెట్టి శ్రీనివాస్ వ్యవహరించారు. మండల విద్యాధికారి మంగు జయప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు క్విజ్ మాస్టర్లుగా తిమ్మంపేట ప్రధానోపాధ్యాయులు దామెర షారోన్, ఉప్పుగల్ ప్రధానోపాధ్యాయులు ఫర్హత్ కౌసర్ వ్యవహరించారు. స్కోరర్లుగా చిదురాల నాగరాజు, మరిపల్లి రమేష్, అయిత కృష్ణమోహన్, వనపర్తి వేణుగోపాల్ బాధ్యతలు నిర్వహించారు. మొదట ప్రిలిమినరీ రౌండ్‌లో భాగంగా పది జట్లకు 50 బహుళైచ్ఛిక ప్రశ్నలతో రాత పరీక్ష నిర్వహించారు. ఇందులో అత్యధిక ప్రతిభ కనబరిచి మొదటి ఆరు స్థానాల్లో నిలిచిన ఆరు పాఠశాలల జట్లను ఫైనల్ రౌండ్‌కు ఎంపిక చేశారు.

అనంతరం ఆరు రౌండ్లలో వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలతో ఉత్కంఠభరితంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. తుది ఫలితాల్లో జెడ్‌పిహెచ్ఎస్ తమ్మడపల్లి (జి), కెజిబివి జఫర్‌గఢ్, పిఎంఎస్‌హెచ్ఆర్ఐ జెడ్‌పిహెచ్ఎస్ కూనూరు పాఠశాలల జట్లు వరుసగా మొదటి మూడు స్థానాలను సాధించాయి.

ఈ మూడు పాఠశాలల జట్లు జిల్లా స్థాయిలో నిర్వహించనున్న క్విజ్ పోటీలకు ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా పరిశీలకులు మందరపు రామారావు, మండల విద్యాధికారి మంగు జయప్రకాశ్ విజేత విద్యార్థులను అభినందించి, జిల్లా స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పోటీల నిర్వహణలో పారదర్శకతకు ప్రాధాన్యత నిస్తూ, మొత్తం కార్యక్రమాన్ని వీడియో చిత్రీకరణతో కట్టుదిట్టమైన పద్ధతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, మిస్ కోమామిడాల శివ, సిఆర్పిలు పుట్టస్వామి, మంద బాబు, సునీత తదితరులు పాల్గొన్నారు.

రేపు ఫాస్ట్ మ్యాథ్స్ క్విజ్ పోటీలు

ఇదే పాఠశాల ఆవరణలో నవంబర్ 6వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు మండల స్థాయి ఫాస్ట్ మ్యాథ్స్ క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి మంగు జయప్రకాశ్ తెలిపారు. పాఠశాల స్థాయిలో ఎంపికైన అన్ని ఉన్నత పాఠశాలల జట్లు తమ గైడ్ టీచర్లతో కలిసి నిర్ణీత సమయానికి హాజరుకావాలని ఆయన కోరారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/తరిగొప్పుల: నర్మెటలోని కెఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన యాటెల్లి ఉప్పలయ్య కూతురి వివాహానికి జనగామ శాసనసభ్యుడు డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి, నాయకులు లింగం, నర్సింగరావు, సర్పంచ్‌లు రవి, శ్రీను, జైపాల్, నాయకులు రవి, శ్రీనివాస్‌రెడ్డి, రామరాజు, రాజేశ్వర్‌గౌడ్, సుధీర్, తదితరులున్నారు.

ముసాయిదా ఓటరు జాబితాలో

పేరు లేకున్నా ఫారం–6 సమర్పించవచ్చు



ప్రజాపక్షం/జనగామ టౌన్ : ముసాయిదా ఓటరు జాబితాలోని పేరు లేని గతంలో నమోదైన ఓటర్లు సైతం ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. గతంలో ఓటరుగా నమోదైన వారు ఫారం–6 సమర్పించేందుకు ఎలాంటి సందేహాలు, ఆందోళనలు పెట్టుకోవద్దన్నారు. ఫారం 6తో పాటు డిక్లరేషన్ సమర్పించినంత మాత్రాన తప్పుడు ప్రకటన ఇచ్చినట్లు పరిగణించరని పేర్కొన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950లోని సెక్షన్ 31 ప్రకారం చర్యలు తీసుకుంటారనే భయం అవసరం లేదన్నారు. 01.08.22 నుంచి అమలులో ఉన్న ఫారం–6 డిక్లరేషన్ గతంలో ఓటర్లుగా నమోదైన వారికి వర్తించదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు. గతంలో ఓటరు జాబితాలో పేరు ఉన్నా లేక పోయినా అర్హులైన వారందరు ఫారం–6 సమర్పించవచ్చని తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని ఇఆర్వోలు, ఎఇఆర్వోలు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఫారం–6 సమర్పించి తుది ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

ఘనంగా నరసింహులు వర్ధంతి వేడుకలు

ప్రజాపక్షం/పాలకుర్తి : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నర్సింహులు వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో పద్మశాలి సంఘం, సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో చెరగని ముద్ర వేసిన ప్రముఖ పోరాట యోధుడు నల్ల నర్సింహులు అన్నారు. జీవితాంతం పేదలు, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన నల్ల నరసింహులు నిఖార్సయిన కమ్యూనిస్టుగా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు ఎల్లయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, కృపాకర్, శ్రీధర్, సమ్మయ్య, శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు అశోక్, కిరణ్, సోమయ్య, విజయ్‌కుమార్, సోమయ్య, సిపిఐ(ఎం) నాయకులు సోమన్న, సోమసత్యం, అశోక్, బాబు, వేణు, శ్రీను, చంద్రశేఖర్, శివకుమార్, సత్యనారాయణ, లక్ష్మి నర్సు, సోమన్న, శేఖర్ పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించేందుకు కృషి

సర్పంచ్ కాక సుమతి

ప్రజాపక్షం/వాజేడు : ధర్మవరం గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం సర్పంచ్ కాక సుమతి సందర్శించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో రాత్రి వేళల్లో ఆకతాయిలు మద్యం సేవించి ఖాళీ సీసాలు పడవేస్తున్నారని ప్రధానోపాధ్యాయుడు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సర్పంచ్ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

పోగొట్టుకున్న ఫోన్‌ను అందజేసిన ఎస్సై

ప్రజాపక్షం/వాజేడు : పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఆధునిక సాంకేతిక సహాయంతో గుర్తించి బాధితుడికి గురువారం వాజేడు ఎస్సై జక్కుల సతీష్ అందజేశారు. వాజేడు మండలం కొప్పసూరు గ్రామానికి చెందిన రోడ్డు సమ్మయ్య అనే వ్యక్తి వెంకటాపురం నుంచి కొప్పసూరు గ్రామానికి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీంతో వాజేడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై జక్కుల సతీష్ స్పందించారు. పోలీస్ స్టేషన్‌లోని సాంకేతిక విభాగం నిర్వాహకుడు కానిస్టేబుల్ రమణ సహకారంతో కేంద్ర ప్రభుత్వ ఫోన్ గుర్తింపు పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్ ఆచూకీని గర్తించారు. అనంతరం బాధితుడు రోడ్డ సమ్మయ్యకు ఫోన్‌ను తరిగి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై జక్కుల సతీష్ మాట్లాడుతూ ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, ఆధునిక సాంకేతికత ద్వారా పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తుంచే అవకాశం ఉందని తెలిపారు.

మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాపక్షం/మల్లంపల్లి : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమం గురువారం జరిగింది. మండలంలోని మల్లంపల్లి, జాకారం, బండారుపల్లి, శ్రీనగర్, మహ్మద్‌గౌస్ పల్లి, పందికుంట, శివ తండా, రామచంద్రాపురం గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీలు, అంగన్వాడీ భవనాలు, సిసి రోడ్లు, డ్రైనేజ్‌లు, కూరగాయల మార్కెట్లు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. అలాగే మండల ప్రజల దీర్ఘకాలిక తాగునీటి సమస్యకు పరిష్కారంగా రామప్ప నీటిని డీఫ్లోరైడేషన్ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసి సురక్షిత తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కుసుమ సునీత, మండల సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.



పిడిఎస్ అక్రమ నిల్వలపై దాడి

ప్రజాపక్షం/తరిగొప్పుల: పిడిఎస్ రైస్ అక్రమంగా నిల్వ చేశారని పక్కా సమాచారంతో సిఐ దేవేందర్, ఎస్ఐ రఘుపతి దాడులు నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన చెన్నూరి గణేష్ ఇంటి వద్ద, చెన్నూరి రమేష్ ఇద్దరూ కలిసి పిడిఎస్ రైస్‌ను అక్రమంగా నిల్వ చేశారని గుర్తించారు. బియ్యానికి పసుపు కలిపి ఉండడం వల్ల ఆ బియ్యాన్ని ల్యాబ్‌కు పంపించడం జరిగిందని, ల్యాబ్ ఫలితాలు వచ్చిన తర్వాత ఆ ఇద్దరు వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా కిరాణ షాపులలో కానీ, రైస్ మిల్‌లో కానీ ప్రభుత్వం సూచించిన బియ్యం రేట్లను ఎక్కువగా అమ్మినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సంజీవ, కానిస్టేబుల్ కనకరాజు, పోలీస్ సిబ్బంది జిపిఒ కరుణాకర్ పాల్గొన్నారు.

రైతులు – విద్యార్థుల మధ్య వారధిగా కావేరి యూనివర్సిటీ

ప్రజాపక్షం/గజ్వేల్ : వ్యవసాయ రంగంలో విద్య, పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం మరియు క్షేత్రస్థాయి అనుభవాలను అనుసంధానం చేయడమే లక్ష్యంగా గురువారం గౌరారం కావేరి విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఆధ్వర్యంలో రైతులువిద్యార్థుల ముఖాముఖి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంతో రైతులకు మరియు భవిష్యత్తు వ్యవసాయ నిపుణులుగా ఎదుగుతున్న విద్యార్థులకు పరస్పర అభిప్రాయాలు, అనుభవాలు, విజ్ఞానాన్ని పంచుకునే అవకాశం కలిగింది. యూనివర్సిటీలో చేపడుతున్న వ్యవసాయ కార్యకలాపాలు, సాగు పద్ధతులు, ఆధునిక విధానాలు, పరిశోధన కార్యక్రమాలను వారు పరిశీలించారు. అనంతరం కావేరి సీడ్స్ పరిశ్రమను సందర్శించి విత్తనాల ఉత్పత్తి, శుద్ధి, ప్రాసెసింగ్, నాణ్యత ప్రమాణాలు తదితర అంశాలపై అవగాహన పొందారు. ముఖాముఖి



సమావేశంలో రైతులు తమ క్షేత్రస్థాయి అనుభవాలు, సాగులో ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు, అవసరాలు మరియు అంచనాలను విద్యార్థులు, అధ్యాపకులతో పంచుకున్నారు. అదే విధంగా విద్యార్థులు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, నూతన ఆవిష్కరణలు, శాస్త్రీయ సాగు పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు పుస్తక పరిజ్ఞానంతో పాటు క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పించగా, రైతులకు ఆధునిక వ్యవసాయ పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించడానికి దోహదపడింది. వ్యవసాయ విద్యాసంస్థలు, పరిశోధనా కేంద్రాలు, పరిశ్రమలు మరియు రైతుల మధ్య సమస్యాన్ని బలోపేతం చేయడం ద్వారా రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, సుస్థిర సాగుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని, రైతుల అనుభవం, విద్యార్థుల విజ్ఞానం, శాస్త్రవేత్తల పరిశోధన, పరిశ్రమల సాంకేతికత అంశాల సమన్వయంతో వ్యవసాయం మరింత అభివృద్ధి చెందుతుందనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావ్, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డీన్ డాక్టర్ పుష్పలత, ప్రొఫసర్ సురేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌ను సంపూర్ణ కరువు జిల్లాగా ప్రకిటించాలి



ప్రజాపక్షం/కొల్చారం : మెదక్ జిల్లాను సంపూర్ణ కరువు జిల్లాగా ప్రకటించి,కరువు నివారణ చర్యలకు రూ.10 వేలు కోట్లు కేటాయించాలని సీపీఎం జిల్లా కోశాధికారి నరసమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కొల్చారం మండల తహసీల్దార్ శ్రీనివాస్ చారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నర్సమ్మ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో జిల్లాలో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రమంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా లో సుమారు 90 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, అయినప్పటికి కరువు పరిస్థితులను పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సుమారు రెండు లక్షల ఎకరాల్లో సాగు జరుగుతున్న జిల్లాలో కేవలం మనోహరాబాద్ మండలాన్ని మాత్రమే కరువు మండలంగా ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లాను సంపూర్ణ కరువు జిల్లాగా ప్రకటించి రైతులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోలనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థికి రోడ్డు ప్రమాదం.. తీవ్ర గాయాలు

ప్రజాపక్షం/పాపన్నపేట : కళాశాలకు వెళ్లిన విద్యార్థి రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన ఘటన గురువారం మండల కేంద్రమైన పాపన్నపేటలో చోటుచేసుకుంది. మల్లంపేట రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో దుర్గాప్రసాద్ అనే ద్వితీయ సంవత్సరం బైపీసీ విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే నార్సింగి గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ పాపన్నపేట ప్రభుత్వ కళాశాల లో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువు తున్నాడు. కళాశాల సమయంలో మూత్రవిసర్జన నిమిత్తం మల్లంపేట రహదారి వైపు వెళ్లిన దుర్గాప్రసాద్ తిరిగి వస్తుండగా ఎక్సెల్ ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. దీంతో విద్యార్థి తీవ్రంగా గాయపడటంతో వెంటనే కళాశాల అధ్యాపకులు అతడిని పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో విద్యార్థి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. కళాశాల సమయాల్లో విద్యార్థుల భద్రతకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థుల కదలికలపై పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

విద్యాభివృద్ధికి కృషిచేస్తా.. నూతన ఎచ్ఎం వెంకటయ్య

ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : ధూల్మిట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులుగా మరియు కాంప్లెక్స్ ఎచ్ఎంగా చిలుక వెంకటయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న ప్రధానోపాధ్యాయులు వెంకటయ్యను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ధూల్మిట్ట మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారిగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉన్న అనుముల కర్ణాకర్ రెడ్డి అక్టోబర్ 31 శనివారంతో పదవి విరమణ కావడంతో కాలీ అయిన పోస్టులో, పాఠశాల ఉపాధ్యాయులుగా ఉన్న వెంకటయ్య ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు తీసుకున్న చిలుక



వెంకటయ్య మాట్లాడుతూ, ధూల్మిట్ట పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ధూల్మిట్ట పాఠశాల ఉపాధ్యాయుల బృందంతో పాటుగా, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేషంలో విద్యార్థుల పురోగతి (ప్రోగ్రెస్)పై తల్లిదండ్రులతో చర్చించారు. క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు వచ్చేట్లుగా చూడాలని సూచించారు. విద్యార్థుల విద్యాభి వృద్ధికి పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలసి ప్రత్యేక కృషి చేస్తానని పేర్కొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రజాపక్షం /నిజాంపేట : దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, తాసిల్దార్ శ్రీనివాస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థుల చదువుల పట్ల ఆరా తీశారు. గణిత బోధన చేసి విద్యార్థులకు గణితం పై అవగాహన కల్పించారు. నిజాంపేట మండలం నందగోకుల్, తిప్పన గుళ్ళ, నార్లపూర్, బచ్చురాజ్ పల్లి, నందిగామ గ్రామాల్లో ఐకెపి, సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నందగోకుల్ ప్రభుత్వ పాఠశాలను సర్పంచ్ భానుప్రకాశ్ రెడ్డి తో సందర్శించి, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులు గణితంపై మక్కువ పెంచుకోవాలని, కొద్దిసేపు గణిత బోధన చేశారు. ప్రభుత్వం ప్రతి రైతును గిట్టుబాటు ధరతో పాటు 500 బోనస్ అందిస్తుందని దళారులను



నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించవచ్చని రైతులకు తెలిపారు. ఏపిఎం అశోక్, సీసీ వెంకటరాజాం, రవీందర్, వివో ఏ మంగ, ఉప సర్పంచ్ కుమార్, పాలకవర్గం సభ్యులు ఉన్నారు.

పశువుల్లో... వ్యాధినిరోధక శక్తి పెంచేందుకు నట్టల నివారణ మందు పంపిణీ

- హైపర్ జిన్ ద్రవం తినిపిస్తే నట్టలు క్షీణించి పశువుల్లో ఎదుగుదల
- పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ రమేష్ బాబు
- మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్

ప్రజాపక్షం/గజ్వేల్ : పశువులు, లేగలు, దూడల్లో రోగ నిరోధక శక్తిని పెంచేందుకు నట్టల నివారణ మందు పంపిణీ చేస్తున్నట్లు పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ రమేష్ బాబు, మున్సిపల్ చైర్మన్ గంగి శెట్టి చందన రవీందర్ పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డులో వార్డు కౌన్సిలర్ గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ తో కలిసి నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేలు రకం జాతి పశు సంపద ఉత్పత్తికి ప్రభుత్వం చర్యలు చేపడుతూ వారం రోజులపాటు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పశువుల ఆరోగ్యం కాపాడితేనే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని, దీనిని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ పరిధిలోని 20 వార్డులో యుద్ధ ప్రాతిపదికన పశువులకు నట్టల నివారణ మందు వేస్తున్నట్లు స్పష్టం చేశారు. లేగలు, దూడలు సరిగా ఎదగకుండా మట్టి తినడంతో రక్తం క్షీణించి వ్యాధుల బారిన పడతాయని చెప్పారు. పుట్టిన రోజు నుండి ఆరు నెలల పాటు ప్రతి 15 రోజులకు ఒకసారి హైపర్ జిన్ ద్రవం తినిపిస్తే నట్టలు క్షీణించి త్వరగా ఎదిగి ఎదకు వస్తాయని అన్నారు. పాడి రైతుల సంక్షేమం, గ్రామాల ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఈ కార్యక్రమం ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హాజీ పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ గణేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/గజ్వేల్ : గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చైర్మన్ చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు, కౌన్సిలర్లు,



ఆయా పార్టీల నేతలు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు కమిషనర్ గణేష్ రెడ్డికి కేక్ కట్ చేసి తినిపించడంతోపాటు ఘనంగా సత్కరించారు. కమిషనర్ గణేష్ రెడ్డి నేతృత్వంలో గజ్వేల్ పట్టణం దినదినాభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. చిత్తశుద్ధి, అంకితభావం, నిబద్ధతతో సేవలందిస్తున్న ఆయన ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

ఆరుతడి పంటలకే ప్రాధాన్యమివ్వాలి



ప్రజాపక్షం/శివ్వంపేట : రైతులు యాసంగిలో ఆరుతడి పంటలకే ప్రాధాన్యమివ్వాలని మండల వ్యవసాయాధికారి లావణ్య రైతులకు సూచించారు. గురువారం ఆమె మాట్లాడుతూ వచ్చే యాసంగిలో ఎలోనినో ప్రభావంతో కరువు పరిస్థితుల నేపథ్యంలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటలను ఎంపిక చేసుకోవాలని, జులై 2027 వరకు వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందన్నారు. విద్యుత్‌ను సైతం పొదుపుగా వాడుకోవాలని, వరి సాగును పూర్తిగా తగ్గించి ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు.

గురుపీఠంలో ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలం గూడురు గ్రామంలోని శ్రీగురుపీఠంలో గురువారం శ్రీదత్తాత్రేయమహాస్వామి, షిరిడిసాయిబాబాలకు అర్చకులు నటరాజ్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి అభిషేకం, అర్చనతో పాటు సాయిబాబాకు హారతి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు శ్రీగురుపీఠం ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నేడు ధన్వంతరి మహాస్వామి షోడోపచార పూజలు

నేడు సాక్షాత్తు నారాయణ స్వరూపమైన శ్రీధన్వంతరి మహాస్వామి జన్మధినం సందర్భంగా శ్రీగురుపీఠంలో శ్రీపంచవటి ధన్వంతరి మహాస్వామికి షోడోపచార పూజ, అభిషేకం, ధన్వంతరి స్తోత్రములతో శతనామార్చన, దివ్య అర్చన, దివ్య మంగళహారతి ఉంటుందని, భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ట్రస్టు చైర్మన్ శివకుమార్‌గౌడ్ తెలిపారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు మాన్యత ఎంపిక

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని పెద్దమడూర్ గ్రామానికి చెందిన పోకల మాన్యత జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైంది. చిన్న వయసు నుంచే క్రీడలపై ఆసక్తితో నిరంతర సాధన, పట్టుదలతో ఈ ఘనత సాధించింది. మాన్యత ఎంపికపై గ్రామ ప్రజలు, యువజన సంఘాల ప్రతినిధులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలోను రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



ప్రజాపక్షం/కొల్చారం : మెదక్ రూరల్ సీఐ ఎం. కృష్ణమూర్తి గురువారం కొల్చారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి కేసుల పురోగతి, పెండింగ్ కేసులు, సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని, ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహమ్మద్ మొయినుద్దీన్, ఏఎస్సై లక్ష్మి రెడ్డి, పోలీస్ సిబ్బంది ప్రవీణ్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు

ప్రజాపక్షం/ రేగోడు: మండల కేంద్రంలోని ఐకెపి ఆధ్వర్యంలో గురువారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు అనంతరం ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దత్తు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గిట్టుబాటు ధర అందిస్తుందని ప్రతి ఒక్కరు రైతులు కొనుగోలు కేంద్రాలకి ధాన్యాన్ని తరలించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ మున్నూరు కిషన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దిగంబర్ రావ్, మాజీ జెడ్పిటిసి రాజేందర్, ఏపీఎం సాయిలు, వ్యవసాయ విస్తరణ అధికారి భూలక్ష్మి , కొత్వాల్ పల్లి సర్పంచ్, సంగమ్మ చౌదర్పల్లి, సర్పంచ్ సురేందర్, మాజీ కో ఆప్షన్ చోటు మియా, కొండాపూర్ పాండరి, వట్టిపల్లి మార్కెట్ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా ,ఐకెపి సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.50 లక్షల వరకు నగదు రహిత వైద్యం

ప్రజాపక్షం/నర్సాపూర్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం ఆర్‌విహెచ్‌పిటి పథకం గురించి నర్సాపూర్ ఎస్ఐ రంజిత్ రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి డబ్బుల కొరతతో వైద్యం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు.

ప్రయోజనాలు :

1. గాయపడిన అర్హులైన బాధితులకు గరిష్టంగా రూ.1,50,000 వరకు నగదు రహిత వైద్యం. 2. ప్రమాదం జరిగిన తేదీ నుంచి 7 రోజుల వరకు నదుపాయం. 3. ఆదాయంతో సంబంధం లేకుండా అర్హులందరికీ వర్తింపు. 4. జాతీయ, రాష్ట్ర, పట్టణ, గ్రామీణ రహదారులపై జరిగే మోటారు వాహన ప్రమాదాలకు వర్తిస్తుంది. 5. గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స.

ప్రమాదం జరిగినప్పుడు చేయాల్సినవి

వెంటనే 112కు కాల్ చేయాలి. బాధితుడిని సమీప పిఎం ఆర్‌విహెచ్‌ఏటి గుర్తింపు పొందిన ఆసుపత్రికి తరలించాలి. ఆసుపత్రి సిబ్బందికి పిఎం ఆర్‌విహెచ్‌ఏటి కింద చికిత్స అందించాలని చెప్పాలి. ఈ సమాచారాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులు, వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాలోని ఒక నిందితుడు అరెస్ట్



ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా, కుంకుమ మిల్లు సమీపంలో ఈ నెల 16న మేకలను మేపుతున్న సమయంలో మారబోయిన నర్సింలు అనే వ్యక్తికి చెందిన ఒక మేకను గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి సంచిలో వేసుకొని దొంగిలించుకెళ్లారు. ఈ ఘటనపై యజమాని కుమారుడు నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిద్దిపేట టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఈనెల 5న సిద్దిపేట పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న గోలెనా కుమార్ @ జికె కుమార్, వయస్సు 30 సంవత్సరాలు, నివాసం గట్టుదుద్దెనపల్లి గ్రామం, మానకొండూర్ మండలం, కరీంనగర్ జిల్లాకు చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా, తన సహచరులతో కలిసి మేకలు, గొర్రెల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడించాడు. ఈ కేసులో దొంగిలించిన మేకను కరీంనగర్‌లో గుర్తు తెలియని వ్యక్తికి రూ.20,000లకు విక్రయించినట్లు తెలిపాడు. నిందితుడి వద్ద ఉన్న విక్రయ సొమ్ము రూ.20,000 నగదును పోలీసులు పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. విచారణలో భాగంగా నిందితుడు తన మరో ఐదు గురు సహచరులతో కలిసి గతంలో కూడా వివిధ ప్రాంతాల్లో గొర్రెలు, మేకల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. ఈ కేసుల్లో నిందితుడి సహచరులు ఇప్పటికే అరెస్టయి జైలులో ఉన్నారు. మరో నిందితుడి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.. అరెస్టయిన నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

కాళ్లకల్ లో ఎక్సైజ్ పోలీసుల దాడులు



ప్రజాపక్షం/మనోహరాబాద్ : మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్ గ్రామ శివారులో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారంతో గురువారం ఎక్సైజ్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో బీహార్ రాష్ట్రానికి చెందిన జ్యోతిష్ కుమార్ అనే యువకుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి 956 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.65 వేలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ చంద్రయ్య గౌడ్, సూపరింటెండెంట్ నరసింహారెడ్డి ఆదేశాల మేరకు డీటీఎఫ్ సీఐ గోపాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఈ తనిఖీలు చేపట్టింది. కాళ్లకల్ గ్రామ శివారులోని కేఎల్ఆర్ గ్రీన్ హబ్ వెంచర్ పరిసరాల్లో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారంతో పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన జ్యోతిష్ కుమార్‌ను తనిఖీ చేయగా అతని వద్ద 956 గ్రాముల ఎండు గంజాయి లభించినట్లు సీఐ గోపాల్ వెల్లడించారు. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగానికి పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాల నియంత్రణకు నిరంతరం నిఘా కొనసాగిస్తూ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ శాఖ అధికారులు పుండరీకం, వహీద్, స్రవంతి, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యకాళ్లను కాల్చవద్దు – భూమిలో కలియదున్నాలి

మండల వ్యవసాయ అధికారి నెలవంక



ప్రజాపక్షం/ అల్లాదుర్గం: వానాకాలంలో వరి సాగు చేసిన రైతులు పంట కోత అనంతరం పొలాల్లో మిగిలిన వరి కొయ్యకాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చవద్దని వ్యవసాయ అధికారి నెలవంక తెలిపారు.వరి కొయ్యకాళ్లను కాల్చడం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు పశువులు, ఇతర జీవులకు ప్రాణహాని కలిగే ప్రమాదం ఉందని అంతే కాకుండా భూమిలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించి, నేలలో సేంద్రియ పదార్థం తగ్గి భూసారం దెబ్బతింటుందని వరి కొయ్యకాళ్లను కాల్చకుండా భూమిలోనే కలియదున్నడం ద్వారా నేల సారాన్ని పెంపొందించుకోవచ్చు. ఇందుకోసం ఎకరాకు 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ఎస్పి) చల్లి, నీరు పెట్టి, అనంతరం కొయ్యకాళ్లను భూమిలో కలిసేలా కలియదున్నుకోవాలి దీనివల్ల వరి కొయ్యకాళ్లు కుళ్లి భూమిలో సేంద్రియ పదార్థం పెరగడానికి, నేల ఆరోగ్యం మెరుగుపడటానికి దోహదపడతాయన్నారు.కావున రైతులందరూ పర్యావరణ పరిరక్షణతో పాటు భూసారాన్ని కాపాడేందుకు వరి కొయ్యకాళ్లను కాల్చకుండా వ్యవసాయ శాఖ సూచించిన పద్ధతులను పాటించాలని తెలిపారు.

నీటి సంరక్షణ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



ప్రజాపక్షం/కొండపాక : కొండపాక మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని కొండపాక మండల సర్వసభ్య సమావేశం గురువారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. కొండపాక రైతు వేదికలో మండల ప్రత్యేక అధికారి టి. గోపాల కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు పలు తీర్మానాలు చేశారు. అధికారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. నీటి సంరక్షణ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి గ్రామంలో మ్యాజిక్ ఇంకుడు గుంతలు, ఇంకుడు గుంతలు , బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు వ్యవసాయ క్షేత్ర గుంటల నిర్మాణాలను యుద్ధపాతిపదికన చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించారు. మండలంలో వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయ రంగానికి ఏర్పడిన నష్టాలను పరిగణనలోకి తీసుకుని రైతులను, కౌలు రైతులను ఆదుకునేందుకు కొండపాక మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని ప్రభుత్వం సంబంధిత ఉన్నతాధికారులను కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. స్థానిక స్వపరిపాలనలో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న సర్పంచుల బాధ్యతలకు తగిన గుర్తింపు నిస్తూ, వారి గౌరవ వేతనాన్ని పెంచాలని కోరుతూ తీర్మానం ప్రవేశ పెట్టి ఆమోదించారు. అలాగే స్థానిక సంస్థల ప్రతినిధులైన సర్పంచులకు ఎమ్మెల్సీ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించి వారి భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఏకగ్రీవ తీర్మానం ఆమోదించి ప్రభుత్వానికి సిఫార్సు చేశారు.ప్రజలకు తాగునీరు, విద్యుత్ సరఫరా, వ్యవసాయం, రెవెన్యూ గ్రామీణాభివృద్ధి సంక్షేమ పథక అమలులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని పలువురు పేర్కొన్నారు. మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దురుపాక శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో వెంకటేశ్వర్లు తాహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

మంత్రిపై తప్పుడు ప్రచారం మానుకోవాలి కాంగ్రెస్ నాయకులు

ప్రజా పక్షం/రేగోడు: మంత్రిపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నామంటూ రైకోడ్ టిపిసిసి మెంబర్ మున్నూరు కిషన్ కాంగ్రెస్ పార్టీ రేగోడు మండల అధ్యక్షుడు దిగంబర రావు అన్నారు గురువారం రేగోడు మండల పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ గురువుగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మందలిస్తే తప్పే ముందని దానిపై రాద్ధాంతం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు జూకల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన విషయం మర్చిపోయారా విమర్శలు మానుకోవాలని చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ చోటు మియా వట్టిపల్లి మార్కెట్ కమిటీ రేట్ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా కొండాపూర్ సర్పంచ్ పందరి మక్త వెంకటపురం సర్పంచ్ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

పశు పోషణలో జాగ్రత్తలు పాటించాలి

పశు వైద్య అధికారి : డాక్టర్ మోనిక



ప్రజా పక్షం/అల్లాదుర్గం : నేటి దూడలే రేపటి పాడి పశువులని వాటి పోషణ పెంపకం లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ మోనిక అన్నారు. గురువారం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు గర్భకోశపరీక్షలు సాధారణ పరీక్షలు చేసి అవసరమైన వాటికి తగిన మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల గేదెల్లో ఎద లక్షణాలను గుర్తించి కృత్రిమ గర్భం చేయించుకోవడం వలన మేలు జాతి లేగ దూడలు జన్మిస్తాయని పుట్టిన లేగ దూడలకు నట్టల నివారణ మందులు వేసుకోవాలని ముందస్తుగా కాలానుగుణంగా వ్యాధి నివారణ టీకాల వేయించుకోవాలని ఏలినో ప్రభావం ఉన్నందున పశుగ్రాసాలు సాగు చేసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్ మెదక్ జిల్లా సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి. గోపాల మిత్రులు భూమయ్య హరీష్ ఓయస్ పాపయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తాం...



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: జిల్లాలోని వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురువారం ఆయన సందర్శించి,కళాశాలలోని విద్యా వసతులు,విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, కళాశాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై అధ్యాపకులతో చర్చించారు. కళాశాల అభివృద్ధికి,విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కళాశాలకు అవసరమైన సౌకర్యాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలను అధ్యాపకులు అందించాలని సూచించారు. వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి,సాధ్యమైనంత త్వరగా అభివృద్ధి పనులు చేపట్టేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడం ద్వారా పేద,మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డా సునీత,కళాశాల అధ్యాపకులు,మాజీ కౌన్సిలర్ బుచ్చిరెడ్డి.డిసిసి ఉపాధ్యక్షుడు మంద పాండు,బాల్ నర్సు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాపక్షం/గజ్వేల్ : క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు పరిష్కరిస్తూ మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రజాబాట కార్యక్రమం చేపట్టినట్లు టీజీఎస్పి డీసీఎల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి స్పష్టం చేశారు. సిద్ధిపేట జిల్లా వర్గల్ మండలం, గౌరారంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో ముఖాముఖి నిర్వహించి, వారి వ్యవసాయ అవసరాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ సరఫరా పరిస్థితులు తదితర అంశాలపై చర్చించారు. రైతుల వద్దకు నేరుగా వెళ్లి సమస్యలు తెలుసుకోవడం ద్వారా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని చీఫ్ ఇంజనీర్



బాలస్వామి పేర్కొన్నారు. రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి సహకరించాలని కోరారు. ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గాలను చూపడమే తమ లక్ష్యమని అన్నారు. అనంతరం గ్రామ పరిధిలో వాటర్ లెవల్ ఇండికేటర్ సహాయంతో నీటి మట్టాన్ని పరిశీలించారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిరంతరం క్షేత్రస్థాయిలో ఉండాలని, చిత్తశుద్ధితో సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఎస్ఈ చంద్రశేఖర్, గజ్వేల్ డిఇ స్వామి, ములుగు ఎడిఇ శ్రీనివాస్, వర్గల్ ఏఈ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ వీ పరిశ్రమలో అగ్ని ప్రమాదం

ప్రజాపక్షం/కంది : కంది మండలంలోని ఫ్యూర్ ఈవీ బ్యాటరీ బైకుల తయారీ పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరిగింది. గురువారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనలో ఒక ప్లాంట్‌లోని మౌళిక సదుపాయాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేక పోవడంతో ప్రాణనష్టం తప్పింది. సదరు పరిశ్రమలో రెండు ప్లాంట్లు ఉండగా ఒక ప్లాంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అక్కడి మౌళిక సదుపాయాలు, పూర్తిగా కాలిపోయాయి. పక్కనే ఉన్న మరో ప్లాంట్‌లో ముగ్గురు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. అయితే మంటలు ఆ ప్లాంట్ కు వ్యాపించకపోవడంతో వారు సురక్షితంగా బయటపడ్డారు. రేండేళ్ల క్రితం సైతం ఈ పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరిగింది. అప్పట్లో లారీలో ఉన్న బ్యాటరీలకు మంటలు అంటుకోవడంతో అవి పూర్తిగా దగ్ధమయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ మధుసూదన్ రెడ్డి తెలిపారు.

రాజీవ్ వికాసం పథకాలకు నిధులు మంజూరు చేయాలి

ప్రజాపక్షం/ నంగారెడ్డి : చేయూత పిన్షన్లు రాజీవ్ యువ వికాసం పథకాలకు నిదులు మంజూరు చేయాలని బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుగౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేయూత పెన్షన్లు రాజీవ్ యువ వికాసం పథకాలకు వెంటనే నిదులు మంజూరు చేసే లబ్దిదారులకు పెన్సన్లు స్వయం ఉపాధి రుణాలు అందించాలని అదే విధంగా పెండింగ్‌లో స్కాలర్షిప్‌లు, పీజురీ ఎంబర్స్ మెంట్ లకు నిధులు మంజూరు చేసి నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇండ్లు అందించాలని రాబోయే రోజుల్లో బిసీ సంక్షేమ సంఘం ప్రజా సమస్యల పోరాటం చేస్తుందని అన్నారు. ఇట్టి కార్యక్రమం జిల్లా సంఘం అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున పాటిల్, ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నవారు. రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు (మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు) ప్రభు గౌడ్ ఉపాధ్యక్షుడు డి.కిష్టయ్య, ప్రధాన కార్యదర్శులు, కృష్ణ, నాగరాణి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. అంజనేయులు ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామిర్, కోశాధికారి సుదాకర్, గౌడ్, ఉపాధ్యక్షులు శ్రీదర్ మహేంద్ర ముఖ్య సలహాదారు కరంజిత్ సింగ్ కార్యదర్శులు, గౌలీ కార్య నిర్వాహ అధ్యక్షురాలు మానస కార్యదర్శి వీరమణి, సదాశివపేట మండల అధ్యక్షురాలు మౌనిక తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహిళా సమాఖ్య 110వ సమావేశం

ప్రజాపక్షం/సంగారెడ్డి : జిల్లా మహిళా సమాఖ్య 110 వ సమావేశం యోగేశ్వరి జిల్లా సమాఖ్య అధ్యక్షురాలి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్‌డిఓస్ ఉమాహారతి హాజరయ్యారు. మండల సమాఖ్య సమావేశాలలో చర్చించే అంశాలపైన మాట్లాడుతూ పొదుపు మహిళాగా కాకుండా వ్యాపార వేత్తలుగా, ఎదగాలని అదే విధంగా పొదుపు సంఘాలు వ్యాపారం కేంద్రాలుగా కావాలని ,మీమహిళా సమాఖ్య రుణ వితరణ సంస్థగా కాకుండా వ్యాపార రంగంలో కూడా రాణించాలని ప్రతి మండల సమాఖ్య ఆదాయం వచ్చే నెల కార్యక్రమాలు చేపట్టాలని కావాలసిన శిక్షణలకు పెట్టుబడి సహకారం అందిస్తామని తెలిపారు. వచ్చే నెల సమావేశానికి ప్రతిపాదనలతో రావాలని సూచించారు. దీనికి డిపీఎంలు భాద్యత తీసుకోవాలని సూచించారు. అన్ని మండల సమా



ఖ్యలలో మంజూరు అయినా భవనాలను త్వరగా పూర్తి చేసే విధంగా ఎమ్మెర్వో , ఎంపిడిఓ లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎలినో ప్రభావం ఉన్నందున వీబీజీ రామ్ జి పథకం ద్వారా ప్రతి ఒక్కరు. ఇంకుడు గుంతలు అవకాశం ఉన్న వారు నీటి కుంటలు ఏర్పాటు చేయాలని సూచించారు. డీపిఎంలు సెర్ప్ కార్యక్రమాల అమలు పైన అవగాహన కల్పించారు. అదనపు డిఆర్‌డిఓ అన్ని మండల 23/23 సమాఖ్యల అధ్యక్షులు డిపిఎంలు హాజరు కావడం జరిగింది.

ఎల్ నినో ప్రభావం నీటి పొదుపుపై రైతులు దృష్టి సారించాలి



ప్రజాపక్షం/నంగారెడ్డి : ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేఫథ్యంలో భవిష్యత్తులో నీటి లభ్యత తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగాసమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి పి.సోమేశ్వర రావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన కోహీర్ , జహీరాబాద్, ఝరాసంగం , మండలాల్లోని రైతుల పొలాలను సందర్శించి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న బిందు సేద్యం ,తుంపర సేద్యం యూనిట్ల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సూక్ష్మ సేద్య పద్ధతుల వినియోగం వాటి ద్వారా రైతులు పొందుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందు ,తుంపర సేద్య పద్ధతుల ద్వారా పంటకు అవసరమైన నీటిని సరైన సమయంలో తగిన పరిమాణంలో అందించవచ్చని తెలిపారు. తద్వారా నీటివృథాను గణనీయంగా తగ్గించడంతో పాటు తక్కువ నీటితో మెరుగైన దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటు ఏర్పడే పరిస్థితుల్లో సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో రైతులు ఆధునిక సూక్ష్మ సేద్య పద్ధతులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ మంచి ఫలితాలు సాధిస్తుండటంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి రైతు నీటి పొదుపు పద్ధతులను అనుసరిస్తూ అందుబాటులో ఉన్న నీటి వనరులను ప్రణాళిక బద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆధునిక సాగు పద్ధతులను అవలంభించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవచ్చని తెలిపారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో ఈపిసి మహేంద్ర ఇరిగేషన్ డిసిఓ జైపాల్ రెడ్డి సంబందిత రైతులు పాల్గొన్నారు.

ఉద్యమగడ్డ నుంచే మరో పోరాటం

ప్రజాపక్షం/ సిద్ధిపేట : తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన సిద్ధిపేట ప్రాంతం మరోసారి సామాజిక తెలంగాణ ఉద్యమానికి సిద్ధమైందని తెలంగాణ రక్షణ సేన పార్టీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు లోక రవిచంద్ర అన్నారు. తెలంగాణ రక్షణసేన సిద్ధిపేట జిల్లా పార్టీ కార్యాలయ భవన నిర్మాణానికి ఈనెల 13న భూమి పూజ జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులతో కలిసి గురువారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌగోళిక తెలంగాణ సాధన తర్వాత తెలంగాణలో అంతరాలు లేని రాష్ట్రం కోసం కల్వకుంట్ల కవిత నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ విశేష కృషి చేస్తున్నదని చెప్పారు. ఈ క్రమంలో పార్టీ పట్ల రాష్ట్ర వ్యాప్తంగా ఆదరణ పెరిగిందన్నారు. ప్రతి జిల్లాలో టీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఈ నెల 13న పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత స్వయంగా సిద్ధిపేట రంగధాంపల్లి చౌరస్తా సమీపంలో పార్టీ భవన నిర్మాణానికి భూమిపూజ చేయనున్నారని తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి సిద్ధిపేట జిల్లా నలుమూలల నుంచి భారీగా జనం తరలి రానున్నారని రవిచంద్ర వెల్లడించారు.



ఏర్పాట్లు ప్రారంభం : ఈ నెల 13న జరిగే తెలంగాణ రక్షణ సేన పార్టీ జిల్లా కార్యాలయ భవన నిర్మాణ భూమి పూజ కోసం పట్టణ శివారులోని రంగధాంపల్లి చౌరస్తాలో భూమిని చదును చేయించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు పార్కింగుకు అనువైన ప్రాంతాలను పరిశీలించారు. పార్టీ కార్యకర్తలు, ముఖ్యనాయకులకు కార్యక్రమ బాధ్యతలు అప్పగించారు.13న పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత పట్టణంలో పర్యటించే మార్గాలపై చర్చి రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట, గజ్వేల్, హుస్నాబాద్ నియోజకవర్గాల టీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జీలు చల్లారం మల్లారెడ్డి, కొట్టాల యాదగిరి, శ్రవణ్ కుమార్ గౌడ్, దుబ్బాక పట్టణ అధ్యక్షురాలు అనూరాధ, గౌస్ మియా, బాలాచారి, అనిల్ కుమార్, వెంకటేశ్, కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు హరిప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పరిశోదన విమర్శినాత్మక మూల్యాంకనతో నిర్ణయిస్తారు



ప్రజాపక్షం/పటాన్‌చెరు : ఒక పరిశోదన యొక్క శాస్త్రీయ స్వభావం కేవలం దాని విషయ వస్తువు ద్వారానే కాకుండా దాని పరిశోదన పరీక్ష విమర్శనాత్మక మూల్యాంకనం ,జ్ఞానాన్వేషణ పద్ధతుల ద్వారా నిర్ణయిస్తారని ఐఐఎస్ఈఆర్ (ఐసర్) మొహాలీ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగం తత్వశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఫిలోస్ కోఫి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌కు చెందిన ఆప్లైడ్ సైకాలజీ విభాగం ,విజ్ఞాన శాస్త్రాని శాస్త్రీయంగా మార్చేది ఏమిటీ? మారుతున్న పద్ధతులు వాస్తవికత భావనలు అనే అంశంపై గురువారం అతిథ్య ఉపన్యాసం నిర్వహించింది. తత్వశాస్త్రం , తర్కర శాస్త్రీయ పరిశోదన మనస్తత్వ శాస్త్రం పై అంతర్ బిభ్రాగ దృక్పథాన్ని అందిస్తూ డాక్టర్ కోషి శాస్త్రీయ తార్కికత పునాదులు ,శాస్త్రీయ పద్ధతుల పరిణామ స్వభావాన్ని వివరించారు. పరకల్పనా అపరోహణ నమూనా కార్డ్ పాపర్ యొక్క విధ్యావాద సిద్ధాంతం ,డ్యూహెమ్ క్వైన్ సిద్ధాంతం ,థామస్ కూన్ యొక్క శాస్త్రీయ మార్పు సిద్ధాంతంతో సహా కీలక తాత్విక చట్రాలను చర్చించారు. ఈ సమావేశం శాస్త్రీయ హేతుబద్ధత పరికల్పన పరీక్ష నిర్ధారణ, విధ్యావాద యోగ్యత , శాస్త్రీయ సిద్ధాంతాల మూల్యాంకనంలో ఎదురయ్యే సవాళ్లపై విలువైన అంతర్దృష్టులను అందించింది .శాస్త్రీయ జ్ఞానం ఏలా అబివృద్ధి చెందుతుంది. వాస్తవికత గురించిన భావనలు ఏలా పరిణామం చెందుతాయి అనే దానిపై విమర్శనాత్మకంగా ఆలోచించమని పాల్గొని వారిని ప్రోత్సహించింది. ఈ కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దిదా శర్మ, అధ్యక్షత వహించారు. ఆమె స్వాగతం పలికి కార్యక్రమ నేఫథ్యాన్ని వివరించారు. ముగింపు ప్రసంగంలో డాక్టర్ కోఫి పంచుకున్న లోతైన జ్ఞానాన్ని ప్రశంసించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నవ్య వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

రామగిరి క్షేత్రం అపురూపం...

ప్రజాపక్షం/సిద్ధిపేట అర్బన్: పెద్దపల్లి జిల్లాలోని రామగిరి క్షేత్రం అద్భుతమని, సీతారాముల దర్శనం మహాద్భుతమని బుస్సాపూర్ మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం బుస్సాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సదాశివ రెడ్డి,చిన్నగుండవెల్లికి చెందిన సురేష్‌లు కలిసి గురువారం పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ సూచన మేరకు రామగిరి ఖిల్లాలోని 7 ద్వారాలు పూర్తి చేసి శ్రీ హనుమ లక్ష్మణ సమేత సీతారామ చంద్రుల వారిని దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగిరి ఖిల్లా తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలోని రామగిరి ఖిల్లా విశిష్టమైన పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిందన్నారు. రామగిరి క్షేత్రం అద్భుత కళా సంపదకు నిలువెత్తు నిదర్శనమని,నాటి శిల్పుల నైపుణ్యతకు తార్కాణమన్నారు. రామగిరి కోటను గురిజాల కమ్మవంశీయులు పరిపాలించారని,ఆహ్లాదపరిచే ప్రకృతి రమణీయ దృశ్యాలు ఓవైపు,ఉల్లాసాన్ని పంచే సెలయేటి గలగలలు,అబ్బురపరిచే కళాఖండాలు మరోవైపు,రాజుల ఏలుబడిలో శతాబ్దాల చరిత్ర కలిగిన రామగిరి ఖిల్లా,ప్రాచీన కళావైభవాన్ని చాటుతూ నేటికీ పర్యాటకులను అలరిస్తు విరాజిల్లుతోందన్నారు. కాకతీయుల కాలంలో శిల్ప కళాపోషణకు పెట్టింది పేరుగా ఉండేదన్నారు. రామగిరి పర్యాటక కేంద్రంగానే కాక ఆధ్యాత్మిక కేంద్రాంగాను బాసిల్లుతోందని,200 రకాలకుపైగా వన మూలికలను కలిగివున్న ఈ ఖిల్లా ఆయుర్వేద వైద్యానికి మూలకేంద్రంగా పేరొందిందని, చారిత్రాత్మక నేపథ్యంతో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని తెలిపారు. రామగిరి క్షేత్రాన్ని సందర్శించి సెల్ఫీ తీసి పంపిన భక్తులకు పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ బహుమతులు అందజేస్తానని ప్రకటించినట్లు సమాచారం.

నల్ల నర్సింహులు ఆశయ సాధనకు కృషి చేయాలి – సుందర్

ప్రజాపక్షం/దేవరుప్పుల: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు 33వ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామం కడవెండిలోని స్మారక స్థూపానికి సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు ఏల సుందర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం నల్ల నర్సింహులు చేసిన పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాషిపాక రాములు, ఉప సర్పంచ్ రేణుక కొమురయ్య, నాయకులు మహేష్, హనుమంతు, కొమురయ్య, యాకన్న, సుధాకర్, సతీష్, ప్రభాకర్, సతీష్, ప్రభాకర్, రామసొక్కం, సోమన్న, వీరస్వామి, యాదగిరి, ఉపేందర్, రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.